ఈ సంవత్సరం మార్చి 13 వ తేదీ రాజస్థాన్‌లో విధించిన రాష్ట్రపతి పాలనను యెత్తివెయ్యాలని డిమాండ్ చేస్తూ 13 మంది ప్రతిపక్ష సభ్యుల తరఫున జనసంఘ్ సభ్యుడు శ్రీ వి. యం. భోర్డియా నేడు రాజ్యసభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

శ్రీ భోర్డియా ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఇండిపెండెంటు కాసనసభ్యులు యే ప్రభుత్వానికి మద్దతు యిస్తున్నారో గమనించవలసిందనీ, మంత్రి పర్యాన్ని యీర్పాటుచేయవలసిందిగా, శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను రాజస్థాన్ గవర్నర్ ఆహ్వానించా, కాంగ్రెస్‌పక్ష నాయకుడు శ్రీ హరిదేవ్ జోషీని ప్రభుత్వం ఏర్పరచమని ఆహ్వానించకుండా రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేశారని ఆయన అన్నారు.

పార్టీపరంగా ఎవరికీ మద్దతు యివ్వకుండా స్వతంత్రంగా వున్న ఒక ఎమ్మెల్యేను ముఖ్యమంత్రిగా ఆహ్వానించవచ్చునని ఈ సభ్యులు ప్రతిపాదించారు. ఈ ఎమ్మెల్యే ఆ తర్వాత కాంగ్రెసు పక్షంలో చేరిపోయాడని ఆయన అన్నారు.

రాజస్థాన్‌లో ఎన్నికలు జరిగిన తర్వాత ఏర్పడిన మంత్రివర్గం ఎన్నికలలో ఓడిపోయిన కాంగ్రెసు మంత్రివర్గమే అని ఆయన అన్నారు.

ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం అనుమతించవలసిందిగా ఆయన కోరారు.

శ్రీ చరణ్ సింగ్ ద్రోహం చేశారట

ఆయనను అభినందిస్తూ ఉ. ప్రదేశ్ కాంగ్రెస్ కాసనసభాపార్టీ తీర్మానం

లక్నో, ఏప్రిల్ 3

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనమైన ఎదిస్థితి గురించి చర్చించేటందుకు చేపిక్కన ఏ మాత్రమే మిన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కాసనసభాపార్టీ శ్రీ చరణ్‌సింగ్‌ను (ఈయనే రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రి, ఇరవైమంది సభ్యులు పెంటపెట్టుకొని బయటపడి వేరే ప్రభుత్వం ఏర్పరచడానికి సిద్ధపడిందని) అభినందిస్తూ ఒక తీర్మానం ఆమోదించింది.

ఈసమావేశంలో ప్రసంగించిన ఎజెండు వక్తలు శ్రీ సింగ్ చర్యపట్ల విరోధమైన ఆగ్రహావేశాలు వ్యక్తం చేసినట్లు వార్తా ప్రతినిధి ఒకరు సమావేశం అనంతరం వ్యక్తికల వారికి చెప్పారు.

"ద్రోహం!"

"శ్రీ చరణ్‌సింగ్ వార్తకి ద్రోహం చేసిన తీరుపట్ల ఈ సమావేశం తన తీవ్ర ఆందోళనను, నిరసనను వ్యక్తం చేస్తున్నది.

"ఈ తప్పుగురించి ఆయన ముందుగా కాసనసభాపార్టీకాయినా కాని, పార్టీ అధ్యక్షులనైనా కాని చెప్పినట్లేదు. దీనంతా సంబంధమున్న వేదోలేవీ లేనిస్థితి ఆయన యిలాంటి సిక్కష్టమైన ఎనిచేయడానికి వనిచేశాక ఒక్కటే కారణంచే స్పష్టమవుతున్నది" అని శ్రీ సింగ్‌ను ఆభిశంసిస్తూ చేసిన తీర్మానంలో చెప్పబడింది.

శ్రీ గుప్తాకు జ్ఞానోదయం!

పార్టీ నాయకుడు శ్రీ వి. బి. గుప్తా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ 20 సంవత్సరాల చరిత్రలో కాంగ్రెస్ ఎదుర్కొన్న ప్రతిసంక్షోభం వెనుక ఏదో ఒక కుట్ర వుందని అన్నారు. ఈ సమయంపై చర్చలో పాల్గొంటూ, కాంగ్రెస్ ఎప్పుడూ హైకోర్టు జడ్జీ వ్యవహారాన్ని ముట్టుకుంటూ వుండలేదు. రాజ్యాంగంలోని 356 వ నిబంధన ప్రకారం రాష్ట్రపతి పాలన విధించడంపై కూడా కాంగ్రెస్ ఎప్పుడూ ఆభ్యంతరం చెప్పలేదు. ఈ నిబంధనను ఎవరు ఎప్పుడు దుర్వినియోగం చేసినా కాంగ్రెస్ ఖండిస్తుందని ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వపాలన

(1 వ పేజీ తరువాయి)

తరోజు ఉదయం సమావేశంలో, రాష్ట్ర ప్రభుత్వ పాలన ఎత్తివేయడం గురించి చర్చించడం జరిగింది. ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఇంకా ఈ విషయం ఖరారు కాలేదని, పరిస్థితి కాలాలలో వున్న తాత్కాలిక ఉద్యోగులను రద్దు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఉద్యోగుల ప్రస్తుత బలం ఇప్పుడు 20 శాతం, కంటెంజెన్సీలో 10 శాతం స్టేషనరీ ఖర్చులో 20 శాతం తగ్గించాలని నిర్ణయించారు.

ఏదైనా శాఖలో ఉన్న స్థానాలు ఖాళీ చేయడానికి, పరిపాలనలో వున్న తాత్కాలిక ఉద్యోగులను రద్దు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఉద్యోగుల ప్రస్తుత బలం ఇప్పుడు 20 శాతం, కంటెంజెన్సీలో 10 శాతం స్టేషనరీ ఖర్చులో 20 శాతం తగ్గించాలని నిర్ణయించారు.

ఏదైనా శాఖలో ప్రతిపాదనలను పరిశీలించడానికి, రిట్రెంచ్‌మెంటు ఉద్యోగులను తిరిగి నియమించడానికి, ఎత్తివేయవలసిన ఉద్యోగాలను సిఫారసు చేయడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

కేంద్ర, రాష్ట్ర కార్మిక మంత్రుల సభ

మే 10 న న్యూఢిల్లీలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

వచ్చేనెల 10 వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర, రాష్ట్ర కార్మికమంత్రుల సమావేశం జరుగుతుందని కేంద్రకార్మికమంత్రి శ్రీ పెద్దమరి హుతీ నిన్న లుక్కుడ ఎత్తికలలో చెప్పారు.

మంత్రులసభ ఏర్పడినటిలోపున ద్వైపాక్షిక కార్మికస్థాయిసంయుక్తసమావేశం జరుగుతుంది.

మంత్రుల సభలోనూ, స్థాయిసంఘ సమావేశంలోనూ కార్మిక విధానాన్ని ఆమలుపరిచే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య సమస్యలు, ఇబ్బందులు తీర్చి పైస్థాయి బోనస్‌చట్టం భవిష్యత్తు, వివిధ వేజ్‌బోర్డుల సిఫారసుల అమలు మొదలైన సమస్యలు చర్చించబడతాయని శ్రీ హుతీ చెప్పారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ వారి అక్రమాలు

రాజ్యసభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

జనరల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అక్రమాల గురించి నేడు రాజ్యసభలో సభ్యులు మంత్రులనుప్రశ్నలతోముంచెత్తారు.

శ్రీ పీయం. జోషియా ఆపిగ్ ప్రస్తావిస్తూ న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఆర్. దాస్ సమాధానం చెబుతూ, ఎన్నికల కమిషన్‌కు చేసిన నమోదారం ప్రకారం జమ్మూ - కాశ్మీర్‌లో 25 కాసనసభ సీట్లలోను రెండు పార్లమెంటు సీట్లలోనూ ఎన్నికలను నవాలు చేస్తూ పిటీషన్లు అందాయన్నారు.

ఈ ఎన్నికల పిటీషన్ల గురించి ఆదనపు సమాచారం లభ్యంకాలేదన్నారు.

దానితో వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ, ఎన్నికల నిర్వహణలో ఆపకతనకల గురించిన ఫిర్యాదులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అందాయనీ, ఆతని నివేదిక ఇంకా అందవలసి వుందని అన్నాడు.

ఈ ఎన్నికల పిటిషన్ల పై హైకోర్టుతీర్పులో నిర్దేశించిన పద్ధతిలో ఈ ఎన్నికలు జరిగాయని శ్రీ పి. ఆర్. దాస్ అన్నారు.

పాత్రికేయుల వేతన సంఘం నివేదిక

జూన్ చివరలో ప్రభుత్వానికి అందచేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

పాత్రికేయుల, వత్రికల్లో పని చేసే యితర ఉద్యోగుల పేచీల్లోదలు తమ నివేదికలను జూన్ మాసాంతంలో ప్రభుత్వానికి అందించగలపు అని కేంద్ర కార్మికమంత్రి యార్‌జు వత్రికలవారికి చెప్పారు.

ప్రతి పట్టాలకు పి. ఎ. సి. అధ్యక్ష పదవి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

పార్లమెంటు పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ అధ్యక్ష పదవికి యికముందు ప్రతిపక్షసభ్యులు నియమింప బడతారు.

ఇంతకు కాంగ్రెస్‌పార్టీ తనఆంగీకారాన్ని తెలియజేసింది. ప్రతిపక్షాలు సూదా యిందుకు అంగీకరించాయని, ఎవిధ పక్షాల బలాన్ని బట్టి యీ ఎదవని ప్రతిపక్ష పార్టీలు మార్చు చేయాలో దానికి అంగీకరించాయని తెలుస్తున్నది.

కొరిటిపాడు యువజన ఉత్సవాలు

గుంటూరు, ఏప్రిల్ 4

శ్రీ రాయనపాడు సంస్థానంలో కొరిటిపాడులో ఈనెల 18 నుండి 24 వరకు యువజన సంఘం ఆధ్వర్యాన జరిగే వివిధ సాంస్కృతిక పోటీలలో ప్రవేశించడానికి ఏ రోజు శ్రీ ఏ తేదీ వరకు తమ పేర్లను యివ్వాలని ఉత్సవ నిర్వాహకులు తెలుపుతున్నారు.

బహుమతులు

నాటకం	(ప్రథమ)	రు. 500.00
	(ద్వితీయ)	250.00
నాటిక	(ప్రథమ)	250.00
	(ద్వితీయ)	125.00
ఫిజన	(ప్రథమ)	116.00
	(ద్వితీయ)	58.00

ఇవిగాక చురకొన్ని ప్రత్యేకబహుమతులు కూడా వుంటాయి.

ప్రవేశ రుసుం

నాటకం — 15 రు. లు
నాటిక — 10 రు. లు
ఫిజన — 10 రు. లు

వరిపూర్తులు శివ తేదీలోగా శ్రీ కొమ్మినేని వీరయ్య, ఉపాధ్యక్షులు, పట్టణ యువజన సంఘం, కొరిటిపాడు, గుంటూరు పేర సంపాలి.

భారత్ - హంగెరీ దేశాల సాంస్కృతిక సంబంధాలు

పెంపుదలకు ఉభయదేశాల ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

పరస్పరం విస్తృత ప్రాతిపదికపై సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధి చేసుకొనడానికి గల అవకాశాలను భారత హంగెరీ ప్రతినిధులు సేకిక్కడ పరిశీలించారు.

భారత్-హంగెరీ సాంస్కృతిక మార్పిడి పథకంక్రిందనున్న సంయుక్త కమిటీ ఇద్దరాంరంనాడు తన ప్రతిపాదనలను తుది యిమ్మంది.

ఈ మార్పిడి కార్యక్రమం కొన్నేళ్ల పర్యటనలవలన ప్రవహ్నతి వహించిందని హంగెరీ విద్యా, సాంస్కృతిక ఎంత్రి శ్రీ జోస్ కొనోల్నర్ నేటి సమావేశంలో తెలిపారు.

కళలు, సాహిత్య పరిశోధన రంగాలలో కూడా సహకారాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.

ఉన్నతవిద్యసంబంధించిన ప్రాథమిక గ్రంథాల మార్పిడి, ఉత్తమమైనసాహిత్య గ్రంథాల అనువాదాలు, విశ్వ విద్యాలయాల డిప్లొమాలకు ఉభయులు గుర్తింపు మొదలైన అంశాలకు 1967-68 సంవత్సరాల కార్యక్రమంలో అవకాశం ఉండాలని హంగెరీ మంత్రి సూచించారు.

విద్యాశాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ పేర్ సింగ్, ఢిల్లీ పర్వ విద్యాలయ ఉపాధ్యక్షులు డా. టి. యస్. గంగూలీలతో హంగెరీ మంత్రి తన ప్రతిపాదనలనుగురించి చర్చించారు.

సంగీత విద్వాంసుడు హంగెరీ గడించిన ఆసుక్షువాన్ని స్వీకరించవలసిందిగా హంగెరీ మంత్రి కోరారు. ఈవిషయంలో ప్రత్యేక నైపుణ్యం సంపాదించిన వారిని భారత్‌కు పంపిస్తున్నామని అన్నారు.

భారత-హంగెరీ దేశాలమధ్య విద్యారంగంలోని వివిధ అంశాలను పెంపొందించడానికి సంస్థలను నెలకొల్పాలని పూర్వ ఆయన కోరారు.

భారత నాయకులను అపహాస్యం చేస్తూ అమెరికా నాటకం

అసహ్యించుకోవాలని చాగ్లా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

భారతదేశాన్ని, భారత నాయకులను ఆక్షేపణగా చిత్రిస్తున్న అమెరికానాటకాన్ని ఆసహ్యించుకోవాలని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ యం. సి. చాగ్లా నేడు లోక్‌సభలో ఒక విజ్ఞప్తి చేశారు.

ఆటువంటి నాటకాన్ని ప్రదర్శించడం కొనసాగిస్తే అమెరికా - భారతదేశ సంబంధాలు తప్పనిసరిగా దెబ్బతింటాయని వాషింగ్టన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం, అమెరికా విదేశాంగ శాఖను తెలియజేసినని చాందా కువా, డి.సి.శర్మ యశ్‌పాల్‌సింగ్, రామ్ కిషన్ గుప్తాల ఆనుబంధ ప్రశ్నలకు చాగ్లా చెప్పారు.భారతదేశ చాత్యకార్యాలయంతాడా న్యూయార్క్ అధికారులను తగిన విషయంలో కలుసుకుంటుందని ఆయన చెప్పారు.

ఆ నాటకం ప్రదర్శించినసంగుము అమెరికా విదేశాంగశాఖ కార్యాలయం ఈ నాటకాన్ని విచారం వ్యక్తం చేశారనీ, చట్టం ప్రకారం ఆ నాటకాన్ని ప్రదర్శించకుండా తాము చెయ్యగలిగినది చేస్తామని బాసు యిచ్చారని అన్నారు.

ఆ నాటకం అభ్యంతరకరంగాను, వివేగింపు కలిగించేదిగాను వుందనీ, ఆ నాటక ప్రదర్శనలనునిలుపుచేస్తే, దాన్ని ఆసహ్యించుకొనిపోనివ్వడమే మన కర్తవ్యమన్నారు.

ఆనాటకంలో కాంగ్రెసు అధ్యక్షుడ్డి, ప్రధానమంత్రిని హాస్యమాడుతూ, జనరల్ డీగాల్‌ను, అమెరికా అధ్యక్షుడు జాన్సన్ హాబుర్ని, జాక్వెలైన్ కెన్నడీని హాడా వ్యక్తిగతంగా పరిహసించారని శ్రీ మధులిమాయే ప్రశ్నకు చాగ్లా సమాధానం చెప్పారు.

ఆనాటకం ప్రదర్శించిన థియేటర్‌కి "హాస్యాస్పదమైన నాటకాల"ఆని పేరు పెట్టారని కూడా చెప్పారు.

ఆ నాటకాన్ని ప్రదర్శించడం కొనసాగిస్తే అమెరికా - భారతదేశ సంబంధాలు తప్పనిసరిగా దెబ్బతింటాయని వాషింగ్టన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం, అమెరికా విదేశాంగ శాఖను తెలియజేసినని చాందా కువా, డి.సి.శర్మ యశ్‌పాల్‌సింగ్, రామ్ కిషన్ గుప్తాల ఆనుబంధ ప్రశ్నలకు చాగ్లా చెప్పారు.భారతదేశ చాత్యకార్యాలయంతాడా న్యూయార్క్ అధికారులను తగిన విషయంలో కలుసుకుంటుందని ఆయన చెప్పారు.

ఆ నాటకం ప్రదర్శించిన థియేటరుకు న్యూయార్క్ అధికారులు మూసివేయించారని ఆయన అన్నారు.

శ్రీజె.చొక్కారావు

తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షుడుగా ఎన్నిక

(తెలంగాణా)

హైదరాబాద్, ఏప్రిల్ 3

కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులుగా యీ రోజు ఎన్నికయ్యారు.

1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేకంగా యివ్వబడిన హామీల మేరకు ఈ ప్రాంతీయసంఘం ఏర్పడి ఎని చేస్తూ వుంది.

ప్రతిరోజు 1 గంట అదనంగా లోక్‌సభ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

లోక్‌సభ సమావేశాన్ని ప్రతిరోజు ఒక గంట అనంగా జరపడానికి నిర్ణయించారు. ఏప్రిల్ 7 వ తేదీ వరకు ఈ పద్ధతిగా జరుగుతుంది.

పాక్ జలసంధి తుది పోటీలో మైనాధ్ విజయం

బి. యస్. యస్‌కాశ్, ఏప్రిల్ 3

పాక్ జలసంధి ఛాలెంజ్‌కప్ పోటీలో ఎక్కిపు బెంగాల్‌కు చెందిన ఈతగాడు, శ్రీ మైనాధ్ నేను విజయం సాధించాడు.

19.4 మైళ్ళ దూరాన్ని 14 గంటల, 45 నిముషాలలో ఒకే దిమ్మున ఈదాడు

ప్రతిరోజు 1 గంట అదనంగా లోక్‌సభ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

లోక్‌సభ సమావేశాన్ని ప్రతిరోజు ఒక గంట అనంగా జరపడానికి నిర్ణయించారు. ఏప్రిల్ 7 వ తేదీ వరకు ఈ పద్ధతిగా జరుగుతుంది.

పాక్ జలసంధి ఈత పోటీలో మైనాధ్ విజయం

బి. యస్. యస్‌కాశ్, ఏప్రిల్ 3

పాక్ జలసంధి ఛాలెంజ్‌కప్ పోటీలో ఎక్కిపు బెంగాల్‌కు చెందిన ఈతగాడు, శ్రీ మైనాధ్ నేను విజయం సాధించాడు.

19.4 మైళ్ళ దూరాన్ని 14 గంటల, 45 నిముషాలలో ఒకే దిమ్మున ఈదాడు

ముఖ్యమంత్రి ఎదుట ఉద్యోగుల ప్రదర్శన

"రిట్రెంచిమెంటు" దుష్టయత్నానికి 2 వేల మందికి పైగా సచివాలయ సిబ్బంది నిరసన

హైదరాబాద్, ఏప్రిల్ 3

ప్రభుత్వం తలపెట్టే రిట్రెంచ్‌మెంటును నిరసన తెలుపుతూ, రాష్ట్ర పంక్తి పర్యం సమావేశం కావాలని పంపిణీ మంత్రి పద్యాన్నం 3 గంటలు. ఆంధ్రప్రదేశ్ సచివాలయానికి చెందిన యస్. జి వోలు, నాలుగవ తరగతి ఉద్యోగులు 2 వేల మందికి పైగా సచివాలయ పోర్టికో ముందు నేటి సాయంత్రం ప్రదర్శన జరిపారు.

సమావేశానికి హాజరయిన మంత్రులకు ముఖ్యమంత్రికి యీ ఉద్యోగులు ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

"క్రింది తరగతుల సిబ్బందినే ఎందుకు రిట్రెంచ్‌మెంటు జరగాలి" "రెండుపూట్ల సచివాలయ ఉద్యోగులు తగ్గించాలి, శివ నారి సహించలేము"అన్న ప్రశ్నార్థకాలు వారు ప్రదర్శించారు.

కేంద్ర హోంశాఖ కార్యదర్శితో మారికర్ భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

పుదుచ్చేరి కాంగ్రెసు కాసనసభా నాయకుడు శ్రీ వసూక్ మారికర్ నేడు కేంద్ర హోంమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ యల్. పి. సింగ్‌ను కలుసుకున్నాడు. పుదుచ్చేరి పంక్తివర్గ సంఖ్యను 5 గురికి పెంచడానికి అనుమతించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తుంది. అయితే పుదుచ్చేరి కాంగ్రెసు కాసన సభా వార్తలలోని వివిధ ముఠాలను వ్రాతిపద్యం యివ్వడానికి వీలుపుంది. గతంలో ఆక్కడ నలుగురే మంత్రులు.

మారికర్‌తోపాటు మాజీ ముఖ్యమంత్రి వెంకట సుబ్బారెడ్డియార్, పద్రాసు పార్లమెంటు సభ్యుడు నారాయణస్వామి వచ్చారు. తర్వాత వారు కామరాజును కలుసుకున్నారు.

తేపే హోంమంత్రి వై. బి. చావన్‌ని కలుసుకోవాలనుకున్నట్లు మారికర్ తెలియజేశారు.

ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలసిందిగా మారికర్‌ను మార్చి 29న పుదుచ్చేరి లెఫ్టినెంటు గవర్నరు ఆహ్వానించారు.

సత్యపాల్ డాంగ్‌కు పంజాబ్ మంత్రివర్గంలో కాబినెట్ హోదా

చండీఘర్, ఏప్రిల్ 3

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సత్యపాల్ డాంగ్‌ను పంజాబ్ మంత్రి వర్గంలోనికి తీసుకుంటూ ముఖ్యమంత్రి శ్రీ గుర్‌నామ్‌సింగ్ నేడు ప్రకటించారు.

శ్రీ సత్యపాల్‌డాంగ్‌కు క్యాబినెట్ మంత్రి హోదా యిచ్చారు. పూర్ నలుగురు డిప్యూటీ మంత్రులలో ఒకరుగాడా మంత్రివర్గంలోనికి చేర్చుకొంటూ ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు. వారి పేర్లు, ఫకీర్ చంద్, విశ్వంభర్‌నాథ్ మాళ్కర్, ఎస్సానసింగ్, సత్యమ్ సింగ్ జాత్యా.

క్రొత్త మంత్రులు రేపు సాయంత్రం నాలుగు గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తారు.

అమృతసర్ కాసనసభా నియోజకవర్గం నుండి మాజీ ముఖ్యమంత్రి శ్రీ గియానీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్‌ను ఓడించి, శ్రీ సత్యపాల్ డాంగ్ ఎన్నికయ్యారు.

పనిభారం యెక్కువయితే మంత్రివర్గాన్ని విస్తరిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు.

గత మూడు నాలుగు రోజుల్లోను లోపాల్‌లో గోధుమల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.

విశాఖ ఉపఎన్నికకు మరో ముగ్గురి నామినేషన్

విశాఖపట్టణం, ఏప్రిల్ 3

విశాఖపట్టణం-1 కాసనసభా నియోజకవర్గంలో జరగనున్న ఉప ఎన్నిక సందర్భంగా ఐ. యన్. టి. యు. సి. నాయకుడు శ్రీ పెద్దాడ పాపారావు, శ్రీ కె. వి. రమణ ఇండిపెండెంటు అభ్యర్థులుగాను, జనసంఘ్ అభ్యర్థిగా శ్రీ తాత శ్రీరామమూర్తి నేడు మూడుగంటలకు నామినేషన్లు దాఖలుచేశారు. వీరితో నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య తొమ్మిదికి పెరిగింది. రేపు ఉదయం 11 గంటలకి స్క్రూటినీ జరుగుతుంది.

కాంచనలో వాల్‌వండ్ కంపెనీ ఏమైంటు ప్యాకర్‌ని నెలకొల్పుకొంది.

శ్రీజె.చొక్కారావు

తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షుడుగా ఎన్నిక

(తెలంగాణా)

హైదరాబాద్, ఏప్రిల్ 3

కరీంనగర్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులుగా యీ రోజు ఎన్నికయ్యారు.

1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేకంగా యివ్వబడిన హామీల మేరకు ఈ ప్రాంతీయసంఘం ఏర్పడి ఎని చేస్తూ వుంది.

కాంగ్రెస్ ఓట్లు తగ్గుదల

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు యిదివరకటికంటే 2 శాతం పడిపోయాయి. మిత్రపక్ష పార్టీలయిన స్వతంత్రపార్టీదిగాని, జనసంఘ్‌కుగాని, ఇదివరకటికంటె పెద్దగా ఓట్లుపెరుగలేదు. స్వతంత్రపార్టీకి 0.3 శాతం జనసంఘ్‌కు 1 శాతం ఓట్లు పెరిగాయి.

ఇండిపెండెంట్లకు పాపట్లు ఈదపా ఎచ్చాయి. 68 మంది ఇండిపెండెంట్లుగా ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ విచ్ఛిన్నానికి యిండిపెండెంట్ల ఎన్నిక ఒక కారణంగా గీటురాయి వంటిది.

యింతో గమనింప దగ్గవిషయం ఏమంటే కమ్యూనిస్టు పార్టీలకు వచ్చినట్లు తగ్గలేదు. ఉభయ పార్టీల మధ్య ముఖ్యంగా కమ్యూనిస్టు చీలుబ్లో వచ్చిన నిష్పత్తిహీనతే దీనికి కారణం.

నివేదికను రాష్ట్ర సమితిలో ప్ర

వ్యవసాయ పన్నుపుల ధరలు

విజయవాడ, ఏప్రిల్ 4

విజయవాడ రీజినల్ అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ మార్కెటింగ్ డైరెక్టరుకు నేడు అందజేసిన దత్తాంశాలనుండి కొనుగోలుచేసిన 3-4-67 నాటి తోకధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు.)

ధాన్యం 75 కి. 100 కి

కేంద్రాలు : విజయవాడ రు. 37-13 41-50

" కాకినాడ 37-13 43-50
" చిత్తూరు — —
అక్కుపల్లు: విజయవాడ 31-13 41-50
" తాడేపల్లిగూడెం 31-13 41-50
" కాకినాడ 31-13 41-50
" ఆముదాల వలస — —
నన్ను కృష్ణకాటుకలు :
తాడేపల్లిగూడెం 34-13 45-50
నన్నెలు : ఆముదాలవలస — —
మొలకొలుపులు : నెల్లూరు 37-13 41-50

మిల్లు బియ్యం 100 కి

నెంబర్లు : విజయవాడ 78-02
" కాకినాడ " 78-02
అమ్మకాలు : విజయవాడ కొత్తవి 65-82
" తాడేపల్లి గూడెం " 65-82
" కాకినాడ " 65-82
" ఆముదాల వలస —
నన్ను కృష్ణకాటుకలు :
" తాడేపల్లి గూడెం 71-93
నంబర్లు : చిత్తూరు —
నన్నాలు : ఆముదాలవలస —
మొలకొలుపులు : నెల్లూరు 78-02

పేరుశనగ

కాయలు విజయవాడ 147-82
" నంద్యాల 165-50
" ఆదోని 165-50
" విజయనగరం 142-00
పప్పు విజయవాడ 212-50
" నంద్యాల 209-00
" ఆదోని 214-00
" విజయనగరం 214-00
నూనె విజయవాడ 444-60
" నంద్యాల 418-00
" ఆదోని 440-00
" విజయనగరం 430-00

అపరాలు

కందులు : విజయవాడ 95-00
" గుంటూరు 96-00
" ఆముదాలవలస —
మినుములు : విజయవాడ 144-00
" గుంటూరు 150-00
" ఆముదాలవలస 120-00
" విశాఖపట్నం 118-00
పెసలు విజయవాడ 124-00
" గుంటూరు 127-00
" ఆముదాలవలస 116-00
శనగలు : విజయవాడ 140-00

జొన్నలు

అనంతపురం తెల్లవి 59-55
నంద్యాల ఎర్రవి 51-50

బెల్లం

తునలో 1 వ రకం 100-00
" 3 వ రకం 105-00
హిందూపురంలో 1 వ రకం 120-00
" 3 వ రకం 105-00
చిత్తూరులో 1 వ రకం 102-50
" 3 వ రకం 91-10
అనకాపల్లిలో 1 వ రకం 99-00
" 3 వ రకం 84-00
తాడేపల్లిగూడెం 1 వ రకం 111-00
" 2 వ రకం 102-00

టీడీపప్పు

పటపాలెం అమెరికన్ రకం 936-36
" ఇండియన్ 883-36
" బద్దలు 722-72
" ముక్కలు 540-90

మిర్చి

జి. 2. ఒకటవ రకం గుంటూరు 350-00
జి. రెండు రకం " 340-00
జి. వ2 రకం 2. వర్ష —

చింతపండు

చిత్తూరులో 185-00
హిందుపురంలో 1 వ రకం 300-00
" 2 వ రకం 230-00
జంగారెడ్డిగూడెంలో 150-00
మదనపల్లి 255-00

నెయ్యి

	వల్లూరు	దేశవాళి
ఒంగోలులో	840-00	840-00
గుంటూరు	840-00	850-00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు) కొత్తవి : పాతవి
విజయవాడ : 390-00 —
రాజమండ్రి 400-00 —
పాలకొల్లు : 370-00 400-00

EDUCATIONAL

"Account Test (Andhra-Pradesh) Questions/Answers & Summaries Are Available for Subordinate Officers Parts I, II; Executive Officers, P.W.D., and Zillaparishad Tests. Apply

Account Test Institute, Madras-8".

ముస్తాబాద గ్రామ పంచాయతీ

రెండవ నోటీసు

కృష్ణాజిల్లా, గన్నవరంతాలూకా, ముస్తాబాద గ్రామ పంచాయతీలో యీ దిగువ పనులు చేయుటకును 13—4—67 గురువారము సాయంత్రము 3 గంటలవరకు యీ క్రింది సంతకము చేసినవారిచేగాని, వారివలన అధికారము పొందినవారిచేగాని సీల్డు కొండపులు తీసుకొనబడి ఆదేరోజు సాయంత్రము 4 గంటలకు బాహాటముగా కొండపులవారి సమక్షమున తెరువబడును. నిర్ణయించిన కొండపు డిపాజిటు మొత్తం రసీదు కొండపునకు జతపరచవలయును. ఇతర వివరములు ఆఫీసు వనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును

క్రొ.	వని వివరము	ఎస్టిమేటు మొత్తము	డిపాజిట్టు మొత్తము
		రూ.	రూ
1.	వడ్డెరపుల్లూర్ కొండలో మంచినీటి బావి	2100-00	150-00
2.	ముస్తాబాద ఎలిమెంటరీ పాఠశాలవద్ద R. C. C. పైపులు లిగించుట.	220-00	11-00
3.	ముత్యాలమ్మ దేవస్థానంవద్ద R. C. C. పైపు కల్వర్టు.	550-00	27-50
4.	ఆంకమ్మగుడి బజారులోన్డు మరమ్మతులు.	360-00	18-00
5.	కురవలలో మంచినీటి బావి నిర్మాణము.	1000-00	50-00
6.	3 వ వార్డు మహమ్మదీయుల బజారులో మంచి నీటి బావికి బోరింగు వేయించుట.	1700-00	85-00

ముస్తాబాద, తి 3-4-1967

(సం.) అబ్దుల్ జలీల్ ఖాన్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ముస్తాబాద గ్రామ పంచాయతీ.

...ఇవ్వుడు కలపండి
టినోపాల్
బాల్టీడు బట్టల కోసం ఒక పేకెట్!

టినోపాల్ అన్నిటికన్న అధికంగా తెలుపు చేయును

కామాలులాగే ఒక బాల్టీడు బట్టలు ఉతకండి. అయితే ఆఖరిసారి జాడించే ఉప్పరు మాత్రం ఒక పేకెట్ టినోపాల్ వేయండి మీ తెల్లని బట్టలు తళతళా మెరుస్తాయి. చీరెలు, దుప్పట్లు, షర్టులు, దోతీలు ప్రతీ దానికీ అదనపు తెల్లదనం వస్తుంది.

టినోపాలు కాశ్మీయ వైట్‌నర్ — బట్టలకు ఏవిధంగానూ చెరుపుచేయదు. అల్యూమినియం పాయిల్ పేకెట్ టినోపాల్ యొక్క నాణ్యతకు రక్షణ కలిగిస్తుంది, లేపు తిగలకుండా కాపాడుతుంది.

నేడే టినోపాల్ వాడి చూడండి! ఒక పేకెట్‌తో ఒక బాల్టీడు బట్టలు తెల్లనౌతాయి, ఏర రూపా లిస్కువ.

25 గ్రాముల పేకెట్‌లో కూడా లభిస్తుంది

టినోపాల్, జె. ఆర్. గైగి
ఎస్. ఎ., బాల్, స్విట్జర్‌లాండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

ముఖ్యులు గైగి రసాయన పి. ఒ. బాక్స్ 985, బొంబాయి-1. బి. ఆర్
Shilpi SG229 A Tel.

విషమషరతులతో భారత్‌కు అమెరికా రుణం

వాషింగ్టన్, ఏప్రిల్ 3

అమెరికాకు చెందిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ భారతదేశానికి 13 కోట్ల 20 లక్షల డాలర్ల రుణాన్ని ఇవ్వేందుకు అంగీకరించింది. అయితే ఈ రుణాన్ని అమెరికా నుండి ఎరువులూ, పీహుసంపత్తు, వ్యవసాయ పరికరాలు, ఇనుము, ఉక్కు, రసాయనాలు, తదితరాలు కొనుగోలు చేసేందుకు మాత్రమే ఉపయోగించాలనే షరతు విధించడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థను తన గుప్పిటలో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ రుణాన్ని 40 సంవత్సరాలలో తిర్చి ఎచ్చు. మొదటి 10 సంవత్సరాలకు ఒక శాతం వడ్డీ, మిగతా 30 సంవత్సరాలకు 2½ శాతం వడ్డీ చొప్పున చెల్లించవలసి వుంటుంది.

వైపెన్నుపొందిన భారతదేశ దిగుమతి దారులు ఈ రుణ పదుపాయాన్ని ఉపయోగించుకొని అమెరికానుండి సామగ్రిని దిగుమతి చేసుకుంటారు.

భారతదేశంలో ఆహార ఉత్పత్తికి అర్థికాభివృద్ధికి సహాయం చేసే దృక్పథాంతో ఈ రుణాన్ని ఇస్తున్నట్లు అమెరికా సంస్థ ప్రకటించింది.

విశాఖపట్నంలో ఖైదీలపై కాల్పులు

మా పిలేకరి కథనం

విశాఖపట్టణం ఏప్రిల్ 3

విశాఖపట్టణం సెంట్రలు జైలులో నిన్న మధ్యాహ్నం జరిగిన కాల్పులలో ఖైదీ నారాయణమూర్తి, కొల్లా సత్యం అనే యిద్దరు ఖైదీలు అక్కడికక్కడే మరణించగా, నలుగురు మా విలేకరి నేడు తెలియజేశారు.

పి. టి. ఐ. ఉదహరించి సంతవరకు విన్న యీ వార్తను ప్రకటించాం.

కాల్పులకముందు ఖైదీలలోతమలో తాము ఘర్షణ పడుకూపుండగా ఆ ఘర్షణను ఆపు చెయ్యాలంకోసం వార్డర్లు వారిపై లారిచార్జి చేశారు. అందువల్ల పరిస్థితి లేకపోయింది. వార్డర్లు ఆత్మరక్షణకోసం కాల్పులుజరిపారు. 38 మంది ఖైదీలు, 7 గురు వార్డర్లు గాయపడ్డారు. గాయపడ్డవారినందరి నిచికిత్సకోసం కింగ్‌జార్జి ఆసుపత్రికి చేర్చారు.

తమపై కేటాయించబడిన పనివిషయంలో ఖైదీలు తమలో తాము పోట్లాడుతుండగా జైలధికారిని కలుగజేసుకొని వారినివిడదీయడానికి ప్రయత్నించినట్లు ఖైదీలంతా మూకుమ్మడిగా వార్డర్లపై తిరుగుబాటు చేసినట్లూ తెలుస్తోంది. వెంటనే వార్డర్లు ఖైదీలపై కొట్టారు. తర్వాత లాఠీఛార్జి, కాల్పులు జరిపారు.

ఎంతో కాలంగా ఖైదీలపై యివ్వబడినిన రాయితీలు రద్దుచేయడం, యితర నియమాలు ఖైదీలపై విధించడంవల్ల ఖైదీలలో అసంతృప్తి ఏర్పడినందున వారు తిరుగుబాటు చేసినట్లు తెలుస్తోంది.

ఈ వార్త తెలియగానే ఖైదీల ఇన్‌స్పెక్టర్ జనరల్ సి. వి. పాటిల్ హైదరాబాదు నుంచి విమానంలో యిక్కడికి వచ్చారు. ఆయన యిక్కడ మకాం వేసి ఖైదీలపై జరిగిన ఎటికిలన జరుపుతారు. డాయింట్ కలెక్టరు శ్రీ యుగంధర్ విచారణ జరుపుతున్నాడు.

సాయుధ బలగాల తగ్గింపునకు అయూబ్ పరుగు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

పాక్ సాయుధబలాల తగ్గింపు జరగాలంటే ముందుగా కాశ్మీర్ వివాదం పరిష్కారంకావాలని పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ లాహోర్‌లో వ్యక్తం విలేకరులతో మాట్లాడుతూ అన్నాడు.

ఉపయోదేశాలు సాయుధబలాలు తగ్గించుకోవడానికి భారత్ ప్రయత్నం ఎతిపాదిస్తున్నట్లు వచ్చిన వార్తపై వ్యాఖ్యానించవలసిందిగా పత్రికా విలేకరులు కోరగా అయూబ్ ఖాన్ పైవిధంగా అన్నాడు.

అయూబ్ ఖాన్ ఇంకా ఇలా అన్నాడు. "కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించుకొని ఉభయదేశాలు సాయుధబలగాలను తగ్గించుకోవాలనే ప్రతిపాదనను నిజానికి నేనే ముందుగా చేశాను. అయితే భారతదేశం కాశ్మీర్ సమస్యను తీవ్రంగా వర్ణించేందుకు ఇష్ట పడటంలేదు."

యుద్ధ విరమణరేఖపై సాయుధ బలగాల సంఖ్యను తగ్గించాలనే మరో ప్రతిపాదనపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, 'సాయుధ బలగాలను ఒక రంగంలో తగ్గించి, ఏరో రంగానికి తరలించినటం, నిజమైన సాయుధ బలగాల తగ్గింపు కానేరదు. సాయుధ బలగాల సంఖ్య ఆదే విధంగా వుంటుంది' అని ఆయన అన్నారు.

ఆసియాఖండంలోని విశ్వవిద్యాలయాల ప్రతినిధుల సభ

మైసూరులో

మైసూరు, ఏప్రిల్ 3

ఆసియా ఖండంలోని విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో కూడిన ఆసియా మహాసభను ఈ సంవత్సరంలో మైసూరులో జరపడానికి సన్నాహాలు సాగుతున్నాయి.

ప్రపంచంలోనికి ఉత్తమవిశ్వవిద్యాలయాలు తొమ్మిదగల పత్రికలను ఈ మహాసభలో పరిశీలించుతాయి.

ఈమహాసభ నిర్వహణకుగాను మైసూరు విశ్వవిద్యాలయం సెనేట్ 1967-68 బడ్జెట్‌లో రు. 20 వేలను కేటాయించడానికి ఆమోదించింది.

తెలిగ్రాఫ్ ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడ బ్రాంచి కార్యవర్గం

విజయవాడ, ఏప్రిల్ 3

అఖిలభారత తెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఎంప్లాయీస్ యూనియన్ (4 క్లాసు) విజయవాడ బ్రాంచి వార్షిక సర్వసభ్య సమావేశం శ్రీ ఎం. రామపులు అధ్యక్షతన 2వ తేదీన జరిగింది. 1967-68 సంవత్సరానికి యీ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు - ఎం. రామపులు; ఉపాధ్యక్షులు - పి. వెంకటేశ్వరరావు; కార్యదర్శి - సి. హెచ్ వి. ఆంజనేయులు; సహాయ కార్యదర్శి - సి. హనుమంతరావు, కోశాధికారి - కె. తనకబాబు. సహాయ కోశాధికారి - ఎమ్ వీరాజు; ఆర్గనైజింగ్ సెక్రటరీ - వి బాబూరావు, ఆడిటర్ - కె సాంబశివరావు; కార్యవర్గ సభ్యులు - ఎస్. వీరయ్య; ఎ జి. నాగేశ్వరరావు; సర్కిల్ ప్రతినిధులు - సి. హెచ్ వి. ఆంజనేయులు; కె. సాంబశివరావు

తిరువనంతపురం కాంగ్రెసు కమిటీ సమావేశంలో గలభా

తిరువనంతపురం, ఏప్రిల్ 3

నిన్న యిక్కడ ప్రారంభమైన తిరువనంతపురం జిల్లా కాంగ్రెసు కమిటీ సమావేశం రసభాతో ముగిసింది. జిల్లా కాంగ్రెసు కమిటీలోకి కొందరు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనే నిమిత్తమై ఈ సమావేశం జరిగింది.

ఈ సమావేశాన్ని క్రమపద్ధతిలో పీర్చాలు చేయలేకను, కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనే సమావేశాన్ని పీర్చాటు చేయవలసింది రిటర్నింగు ఆఫీసరు అని, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి మాత్రం కాదని సమావేశానికి హాజరయిన సభ్యులలో కొందరుపట్టించారు.

సభ్యులు లేవనెత్తిన ఆభ్యంతరాలను సదాభ్యజాలుచాటున్న జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు త్రోసిపేయుగానే గలాభా చెలరేగింది.

ఈ సమయంలో సమావేశానికి పెద్దసంఖ్యలో కొందరు లోపలికిప్రవేశించి గలాభాను ఉధృతం చేశారు.

శ్రీరంగంలో అన్నాదొరైకి సన్మానం

తిరుచిరాపల్లి, ఏప్రిల్ 3

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదొరైకి నేడు శ్రీరంగంలో ఘన సన్మానం జరిగింది.

శ్రీరంగం కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ వై. వెంకటేశ్వర దీక్షితార్ స్వాగతోపన్యాసం సమర్పించాడు. సన్మానానికి సుమారు 5000 మంది ప్రజలు హాజరయ్యారు.

ఆహార సమస్యను తొలి ప్రాధాన్యం యివ్వాలనీ, మిగిలిన వాటిని తర్వాత పరిష్కరించుకోవచ్చుననీ శ్రీ అన్నాదొరై ఒక తీర్మానంలో పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయాల స్థాయిలో అన్ని స్థాయిలలోనూ కలిసి చదువుకొనే అవకాశాలు కల్పించాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అట్లీ ఆరోపించిన ఒక తీర్మానంలో పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయాలలో అవినీతిని రూపుమాపడానికి ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇంకొక తీర్మానంలో పిలుపునిచ్చారు.

కుంజన్ నంబియార్ స్మారక చిహ్నం

కేరళ విద్యామంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు

ఆలెప్పీ, ఏప్రిల్ 3

ప్రముఖ మళయాళకవి కుంజన్ నంబియార్ స్మారక చిహ్నానికి అంబలప్పుజలోని కేరళ విద్యామంత్రి శ్రీ మహమ్మద్ కోయా నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఆయన స్మారక చిహ్నంగా రు. 88 వేల ఖర్చుతో ఆడిటోరియం, గ్రంథాలయం, కార్యాలయంతోకూడిన భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. ఈ ఉద్దేశాన్ని చెలువరించినది మొదటి కమ్యూనిస్టు మంత్రివర్గం.

వంచకాన్కి కాశాల సంస్థానం అంబల పూజ. ఈ సంస్థానాధీశ్వరులు కుంజన్‌నంబియార్‌ను పోషించారు.

నేడు జరిగిన ప్రారంభోత్సవ సభకు కేరళ సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీ శంకర్‌కురుప్ అధ్యక్షత వహించారు.

కారు ప్రమాదంలో డ్రైవరు మరణం; తొమ్మిదుగురికి గాయాలు

ఆలెప్పీ, ఏప్రిల్ 3

ఆలెప్పీ పట్టణ శివార్లలో నిన్నరాత్రి ప్రైవేట్‌బస్సుతో ఒకటాక్సీ ఢీకొన్నందున టాక్సీ డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు.

ప్రమాదంలో గాయపడిన మరో తొమ్మిది మందిని జిల్లా ఆస్పత్రిలో చేర్చారు.

రాజ్యసభలో వియత్నాంపై చర్చ

ఈ నెల 14వ తేదీన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ఈనెల 14వ తేదీన బుధవారం రాజ్యసభలో వియత్నాం యుద్ధంపై చర్చ జరుగుతుంది

భారతదేశం శాంతి, స్వాతంత్ర్యాలను కాంక్షించే అన్ని దేశాలతోనూ కలిసి వియత్నాంలో శాంతిస్థాపనను కృషిచేయాలని కాంగ్రెసుపక్షపు నేత శ్రీ అట్లీ ఆరోపించిన ఒక తీర్మానంలో పిలుపునిచ్చారు. వియత్నాంపంటి అమెరికా సైన్యాలను ఉపసంహరింపచేయాలనీ, ఆ దేశంలో వివేక సైనిక స్థావరాలన్నింటిని రద్దుచేయాలనీ ఆ తీర్మానం కోరుతూంది.

దేశంలో ద్యాంశలకూ, ఇన్సూరెన్సు కంపెనీలను జాతీయం చేయాలని కోరుతూ పి. యస్. పి. పక్షనేతలు ప్రవేశపెట్టిన మరో తీర్మానంకూడా నేడు లేదా రేపు చర్చకు రావచ్చు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ఆదేశమూ ఫుడ్‌ఆనాలిసిస్ లిమిటెడ్ బీహారు రాని కరువుపీడితులకు రెండు లక్షల రూపాయలు విరాళంగా వంపుతోంది. ఆగ్నేయ బీహారులో ఒక బాంబును నిర్మించి, నీటిసంపులు సప్లయి చెయ్యడానికి పైపులు ఫిట్టింగులు వంపుతోంది. దేశంలో ద్యాంశలకూ, ఇన్సూరెన్సు కంపెనీలను జాతీయం చేయాలని కోరుతూ



సోవియట్ భూమి

నవీన సోవియట్-భారత స్నేహ పత్ర వారిక
తగ్గింపు రేట్లు 31.5.67 వరకు
తెలుగు, తదితర భారతీయ భాషలు
వంవత్సరానికి రూ. 5.00 3 సంవత్సరములకు రూ. 10.00
ఇంగ్లీషు
వంవత్సరానికి రూ. 6.00 3 సంవత్సరములకు రూ. 12.00
మళ్ళీ చందా చెల్లించేవారికి ఒకరూపాయి తగ్గింపు.

ఉచితం: చందాదార్లందరికీ పలు రంగుల అందమైన కేలండర్.
మూశేర్ల చందాదార్లందరికీ ఆదనంగా ఒక ఆకర్షణీయమైన బ్రెకీ మూకా.

ఏ చందా మా ఏజెంట్లకు చెల్లించండి; లేదా నేరుగా దిగువ అడ్రసుకు పంపండి.

సోవియట్ భూమి కార్యాలయం
44, త్యాగరాయ రోడ్, మద్రాసు-17.

SEMBI

ఆంధ్ర విద్యాసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, ఆండ్ పబ్లిషర్ కొల్లిగడ్డ రాజగోపాలరావు, వ్యవహార సంపాదకులు: పీటుకూరు అలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4